# పలకా-బలపం



సత్యవాడ సోదరీమణులు

కోడి 'కొక్కొరో కో' అంటూ కూత పెట్టింది.

గుంపులు గుంపులుగా ఎగురుతూ, ఏదో సమ్మె కృతాగీతాన్ని గానం చేస్తున్నట్లుగా అరుస్తున్నాయి కాకులు. అబ్బి లేచి చూసింది.

'సిన తెల్లారిపోనాది. ఎం చూస పేరాలకుపోవాల. పాడునసి, నెగ నిద్దర. దినమంతా కష్టపడితే ఏగాత్తరం వచ్చే దేటుందా అంట? ఏటి చేదు, డొక్క అట్టాఅట్టానే ఉండిపోతాది' అనుకుంటూ భర్తవైపు జాలిగా చూసింది అబ్బి.

బాగా అలిసిపోయి, అదమరచి నిద్రపోతున్నాడు వెంకన్న.

"మావా! ఓ మావా!" మెల్లగా వెంకన్నను తట్టి లేపింది అబ్బి.

బద్ధకంగా కళ్ళు నులుముకుంటూ లేచి మంచం మీద కూర్చున్నాడు.

"మావా! సినా పొద్దెక్కి పోనాది. బేరాని కెళ్ళ వేటి?" అంది అబ్బి.

వెంకన్న లేచి ముఖం కడుక్కునేందుకు బయటకు వెళ్ళాడు.

'యేటో? ఎదవ బేరాలు! దినమంతా రెక్కలు ముక్కలు సేసుకొని కట్టుబడ్డా పెళ్ళాం బిడ్డలకు కాడైనా సరిగా ఎట్టుకోనేక పోతున్నా' అనుకున్నాడు వెంకన్న.

పడుకున్న మంచాన్ని వారగా నిలబెట్టింది అబ్బి.

పిల్లలు ముగ్గురూ తాటాకుల చాప మీద ఒకరి మీద ఒకరు కాళ్ళూ, చేతులూ వేసుకొని పడుకొని ఉన్నారు.

చంటిదాన్ని తీసి ఉయ్యాలలో వేసింది అబ్బి.

"ఒలే అబ్బీ! బేరాలకి ఎళ్ళిపోతున్నా?" అంటూ కేకేసి వెళ్ళిపోయాడు వెంకన్న.

'పనిలోకి పోవాల!' అనుకుంటూ నిద్రపోతున్న పిల్లల వైపు ప్రేమగా చూసింది అబ్బి.

వాళ్ళిద్దరూ నిద్రపోతున్నారు. పిల్లల మీద కప్పి ఉన్న చింకి చీర మెల్లగా తీసి "నెగరా, రాజా! నే పనికి పోతున్నా! సంటిది ఉయ్యాల్లో ఉంది. ఏడిస్తే ఎత్తుకో" అంది.

రాజా లేచి కూర్చొని దేనికోసమో చాపమీద వెతుక్కుంటున్నాడు.

"ఏటిరా ఎతుకుతున్నావు" అంది అబ్బి.

"నా పలకా—బలపం" అన్నాడు ఇంకా నిద్దరలో ఉన్న రాజా.

"కలొచ్చిం దేటిరా? నేకపోతే పలకా బలపం నీ కెడనుంచి వత్తాయి?" అంది అబ్బి.

ఉలిక్కిపడ్డాడు రాజా. "నిజమేనే అమ్మా! కలే వచ్చిందే" అన్నాడు.

"కలకేటిగానీ, ఆలస్యమైపోనాది. నే పనిలోకి పోవాల, పెళ్ళి నెగిసాక సువ్వూ, అదీ టీ తాగండి" అంటూ చీర కొంగునుంచి పావలా కొడుకు చేతిలో పెట్టింది.

"ఈ పావలా ఎట్టి పలక కొనుక్కుంటాను" అన్నాడు హుషారుగా రాజా.

"పావలాకి పలకేడనుంచి వత్తాదిరా? అయినా టీ నీళ్ళు లేకుండా ఏటి?" అంది అబ్బి.

"అందరూ బళ్ళోకి పోతుంటారు గదంటే! పక్కింగ సనుక్కుంటున్నారు సూడే. నే నొక్కడినే పిల్లల్ల సాకోవాల?" ఏడుపు ముఖం పెట్టి అన్నాడు రాజా.

"సరేనాగరా! ఇప్పటికే ఎండెక్కి పోనాది. ఏల దాటిపోతే అమ్మగోరు కోప్పడతారు. పిల్లల్ని జాగర్తగా సూసుకో" అంటూ వెళ్ళిపోయింది అబ్బి.

అబ్బి నాలుగిళ్ళలో పనిపని చేస్తుంది. మొగుడు వెంకన్న రిక్షా లాగుతున్నాడు. అబ్బి, వెంకన్నా ఇష్టపడి మనువు చేసుకున్నారు. పెళ్ళైన కొత్తల్లో 'ఎన్ను గురుడు ఎంకన్న' అబ్బిని పన్లోకి పోనిచ్చేవాడు కాదు.

"ఈ సెత్త సెదారం పని నీ కెందుకే అబ్బీ! సువ్వేటి? పన్లో కెళ్ళడం ఏటి? నాకు బాగానేదే! నే తెచ్చే పైసలు సాలవేటి?" అనేవాడు. రోజూ ఎన్నో ముచ్చట్లు చెప్పేవాడు.

"మొగబిడ్డ పుడితే రాజా అని పేరెడదాం" అనే వాడు.

అబ్బి నవ్వి, "ఎందుకు నాలాగే పిల్ల వాడూ రిక్షా తొక్కాల్సిందే గందా" అనేది.

"నా కొడుకేం రిక్షా నాగడు. సదువుకొని పెద్దాపీసరోడు అవుతాడు" అనేవాడు.

రాజా పుట్టిన ఒక ఏడాదికి అబ్బిని పనిలోకి పంపేడు వెంకన్న. నాలుగేళ్ళలో అబ్బీ వెంకన్నలు ముగ్గురు బిడ్డలకు తల్లిదండ్రులు అయ్యారు.

మునుపటిలా హాయిగా ముచ్చట్లు ఆడుకునేందుకు అబ్బికీ వెంకన్నకు తీరుబడి లేదు. నాలుగిళ్ళలో పని చేయడంతో అబ్బికి రోజంతా గడిచిపోతోంది. రిక్షా తొక్కి సందెళకు గూటికి చేరిన ఎంకన్న అన్నం తిని నిద్రోతాడు.

దినమంతా శ్రమించే ఆ దంపతులు జీవితంలోని

తాలి సాధ్యాన్ని సరదివపోయారు.

ఆ రోజు మూడిళ్ళ పని పూర్తి చేసి లచ్చి నాల్గో ఇంటికి వెళ్ళేసరికి పదిగంటలు అయిపోయింది. లచ్చి భయంగా "అమ్మగోరూ!" అంటూ పెరటి తలుపులు తట్టింది.

"ఇప్పటికి తీరిందా? నీకు డబ్బిచ్చుకొని మేమే పనులు చేసుకోవాలా? ఏంటే?" కసిరి, బుసలుకొంటూ విసుగ్గా తలుపుతీసింది సరస్వతి.

"లేదమ్మగోరూ! ఏలయిపోవాది. రేపటినుంచి తొందరగానే వచ్చేత్తా" చీపురు తీసుకొని పెరడు వూడుస్తూ మెల్లగా చెప్పింది లచ్చి.

ఆయిదు సంవత్సరాలుగా పనిచేస్తున్నా లచ్చి అంటే సరస్వతికి ఏ మాత్రం విశ్వాసం లేదు. ఏ ఒక రోజు రాకపోయినా జీతం డబ్బులు కోసేస్తుంది. కాస్త లేటైతే చాలు ఎంతో విసుక్కుంటుంది. ఆ రోజు లచ్చికి కష్టం వచ్చిపించింది. అయినా సరస్వతిని విసుక్కోలేదు, రెండిళ్ళలో మాత్రమే పనిచేస్తే బాగుండునని అనిపించింది కాని ఎలా?

"నాలుగిళ్ళలో పని సేస్తేనే పొట్ట నిండా కూడు లేదో ఒక పూటైనా? ఇక రెండు పూటల సంగతి" ఇలా ఆలోచిస్తూ తనకు ఈ విసుగు ఈ కసుర్లు తప్పవనుకుంది. సుపునంగా పని చేసుకుంటున్న లచ్చి రాజాను చూసి "ఎందుకొచ్చినావురా సచ్చినోడా ఈడికి?" అంది.

"అమ్మా. అమ్మా! డబ్బు లియ్యవే పలక కొనుక్కుంటాను" రాజా అన్నాడు.

"డబ్బు లేడ నించొత్తాయిరా? సెల్లిని ఇంటికాడ దాగేసి యాడ కొచ్చేసి నావేట్రా బుద్ధిలేనోడా?" రాజును కోపంగా చూస్తూ అంది లచ్చి.

"సిన్న సెల్లిని పెద్ద సెల్లి ఆడిత్తోంది లేయె నేను సదువుకుంటా, సరసోత్తమ్మ గోరి పిల్లలు ఎంచక్కా బడి కెల్లి సదువు కుంటున్నారు. నూడ నేనటే. నేనూ బల్లోకి పోతా." ఒకటే గోల. తల్లి కొంగు పట్టుకొని మారాం చేస్తున్నాడు రాజా,

"ఇంటి కాడకి పోరా. గాల్లిగా! అయ్యతో సెప్పి పలక తెప్పిత్తాలే." ఆ ఘడియకి వోపిగ్గా వాడికి నచ్చ చెప్పింది లచ్చి.

సరస్వతి వచ్చి "ఇదిగో. లచ్చి. బజారుకు ఎళ్ళి చక్కెర తెచ్చి పెడుదూ" అంటూ పది రూపాయల నోటు లచ్చి చేతిలో పెట్టింది. రెండడుగులు వెనక్కి వేసి మళ్ళీ సరస్వతివైపు వచ్చి "అమ్మగోరూ" అని పిలిచింది.

"ఏమిటి? చెప్పు?" అంది సరస్వతి.

"నా జీతం ఇత్తావన్నారమ్మా" అంది లచ్చి.

"ఇస్తా లేవే. త్వరగా చక్కెర తీసుకురా. పిల్లలు మిటాయి చెయ్యమంటున్నారు". అంది సరస్వతి.

"ఇప్పుడే వచ్చేత్తా రా. ఈడనే కూర్చో" అంటూ దుకాణానికి వెళ్ళిపోయింది లచ్చి.

రాజా పిల్లలు చదువుకుంటున్న గది దగ్గరకు వెళ్ళాడు. సరస్వతి చిన్న కొడుకు మధు, పలక మీద రాసుకుంటున్నాడు. రాజా మధు దగ్గరగా వెళ్ళి చూస్తూ కూర్చున్నాడు.

"ఏంటి? అలా చూస్తున్నావు? నీకు అక్షరాలు రావా?" అడిగాడు మధు.

"నాకు పలకే లేదు, చినబాబూ! అక్షరాలెలా వస్తాయి?" అన్నాడు చిన్నబుచ్చుకుంటూ, రాజా.

"పలక కొనుక్కుని రోజూ బడికి వెళ్ళు. బోలెడు చదువు వస్తుంది" అన్నాడు మధు.

"చినబాబూ! ఒక్కసారి నీ పలక ఇయ్యవూ" జాలిగా అడిగాడు రాజా.

మధు తన పలక రాజా చేతుల్లో పెట్టాడు. రాజా మనసు పట్టరాని ఆనందంతో నిండిపోయింది. పలక ఇప్పుడు తన చేతుల్లో ఉంది. పక్కన ఉన్న బలపం గూడా చేతుల్లోకి తీసుకున్నాడు.

"ఇలా కాదా బలపం పట్టుకుని బడికి ఎళితే






ఎంత బాగుంటాది' లేచి నిలబడ్డాడు రాజా. రాజకుమారుడిలాగ చేతుల్లో పలకను చూసుకుని మురిసి పోతూ ఠీవిగా నిలుచుని ఉన్నాడు. ఆలోచనా తరంగాల్లో మునిగిపోయాడు. అంతే. చెయ్యిజారి పలక కింద పడింది.

మధు చూస్తూ ఉండగానే పలక పగిలి పోయింది. ముక్కలు ముక్కలైంది. బిగ్గరగా ఏడవడం మొదలు పెట్టాడు మధు. రాజా గుండె చెక్కలైంది. భయంతో గజగజ వణికి పోతున్నాడు. పగిలి పోయిన పలకనూ, ఏడుస్తున్న మధునూ చూస్తూ మరింతగా రాజా కాళ్ళూ, చేతులూ వణికి పోతున్నాయి వరుగెత్తు కొని వస్తున్న సరస్వతిని చూసి—

"ఏమయిందిరా, మధూ!" అంది.

మధు ఏడుస్తూనే విషయం చెప్పేడు. సరస్వతి బిగ్గరగా రాజాను తిట్టడం ప్రారంభించి నానా దుర్భాషలు ఆడుతోంది.

"ఏబ్రాసి వెధవలు. గుడిసెల్లో పడున్నవాళ్ళు మేడల్లోకి రావడం ఏంటె? సిగ్గా, లజ్జా? ఇలాంటి వెధవల్ని పనిలోకి పెట్టుకోవడమే తప్పు. ఏదో వెధవ పని చేస్తూనే ఉంటారు. గుడిసెల్లో పడి ఉండక మేడల్లోకి రావడం ఎందుకూ? సిగ్గులేక ఎక్కడి వెధవలు అక్కడ పడి ఉండక" అంటూ ఇంకా ఏమేమిటో అన్నదే పదిసార్లు అంటూ ఉంది.

దుకాణం నుంచి వచ్చిన లచ్చి విషయం తెలుసుకొని, తను కూడా "పాడు ఎదవా! ఊడ కెందుకొచ్చేవురా? నీ మొగానికి పలక కూడానా?" అంటూ కొడుకునే తిట్టింది. వాలుగు కొట్టింది.

రాజా గుడ్లు తేలేసి కొట్టిన తల్లి దగ్గరకే వెళ్ళి తిట్టొద్దని కోరుమని ఏడుస్తూ తిడుతూ ఉన్న తల్లి రెండు కాళ్ళూ పట్టేసుకున్నాడు. ఆ పసివాడి కళ్ళనుంచి గిర్రున నీళ్ళు తిరిగి చెక్కిళ్ళ మీదుగా ధారలై కారుతున్నాయి. వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. సరస్వతి విసుక్కుంటూనే ఉంది. ఇంకా తిడుతూ ఉంది.

లచ్చి మెల్లగా, భయంగా "అమ్మగోరూ! జీతం డబ్బులు" అంది.

సరస్వతి నాలుగు రూపాయలు లచ్చి చేతిలో పెట్టింది. లచ్చి ఆశ్చర్యంగా చూస్తూ నిస్తేజంగా పోయింది. కొయ్యబొమ్మలా నిలబడిపోయింది.

"నీ కొడుకు రూపాయి పలక పగలకొట్టేడు. నీకు ఈ నెల నాలుగు రూపాయలే వచ్చేది. ఎన్నో నాగాలు పెట్టేవుకూడా!" అంటూ లోపలికి వెళ్ళి పోయింది.

పలక పగలకొట్టినందుకు కొరకొరా చూసి, రెక్క పట్టుకొని కోపంగా ఈడ్చుకుంటూ కొడుకుని ఇంటికి తీసుకు వెళ్ళింది లచ్చి.

నెలకి ముప్పై రోజులు కష్టపడితే ఫస్టువాడు ఈ మాత్రం డబ్బులు చేతి కొస్తాయి. ఇలా ఏం జరిగినా ఇచ్చే జీతంలో కొంత కొట్టేస్తారు. గొణుక్కుంటూనే ఇంటి కొచ్చింది లచ్చి.

రాజాను చూస్తుంటే లచ్చికి కోపం ముంచుకొస్తున్నాది. "పలక ఎందుకు పగల గొట్టేవురా, గాడిదా? బుద్ధిలేనోడా, ఎర్రి ఎదవా. అమ్మగోరు రూపాయి కోసేసినారు సూడు." అంటూ కొడుకు వీపు మీద మరో నాలుగు దెబ్బలు వేసింది. ఏడుస్తూ ఒక మూల పడుకున్నాడు రాజా.

**కట్టు కథలు**

ఎన్నిక లొస్తున్నాయి
కట్టు కథలు బోలెడు
ఓటున్న ప్రతివాడికీ
అరచేతిలో స్వర్గాలు!

- ఎల్లోరా

లచ్చి పొయ్యి అంటించి వేడినీళ్ళు కాచి చిన్నపిల్లలిద్దరికీ స్నానాలు చేయించింది. అన్నం వండి పొయ్యి మీద పులుసు పెట్టి ఆలోచిస్తూ కూర్చుంది.

మనసేమీ బాగాలేదు పసివాడిని కొట్టినందుకు. అదేం చేసిండు. అందరి లాగా సదువుకుంటానంటాడు. అంతే గందా. ఈ లోకంలో మనుషులు మనుషుల మధ్య ఈ తేడాలు ఆడికేం తెల్సు— ఎర్రి నాగమ్మ" అనుకుంది.

నేల మీద పడుకున్న రాజాను లేపి ఆప్యాయంగా అన్నం నోట్లో పెట్టి తినిపించింది.

రాజా చెల్లితో ఆడుకుంటున్నాడు.

"ఓరన్నోయ్! మన మెప్పుడు బళ్ళో కెళతాం" జట్లు జట్లుగా స్కూలుకు వెళుతున్న పిల్లలను చూస్తూ అడిగింది రాజా చెల్లెలు.

"ఎల్తాంలేయే. నాన్న పలక కొంటా నన్నాడు బడికి పంపిత్తా నన్నాడు" అన్నాడు రాజా.

పిల్లలు మాట విన్న లచ్చి మనసు ఒకటే పిచ్చోడు. పిల్లల్ని సదివిస్తా నంటాడు. ఎట్టాగ సదివిస్తాడు. మనకి సదువేటి మావా? అంటే ఆ రోజొత్తాది వేయే అంటాడు ఎర్రిబాగులోడు. నిజంగా ఆ రోజు ఎనాగొత్తాది? ఎందు కొత్తాది. ఎప్పుడూ రాదు' నిట్టూర్చింది లచ్చి.

ఆ సాయంత్రం లచ్చి పని నుంచి వచ్చేసరికి వెంకన్న పిల్లలతో ఆడుకుంటున్నాడు. లచ్చి వెంకన్నను చూచి ఆశ్చర్యపోయింది.

"అప్పుడే వచ్చావే మావా" అని లచ్చి అడిగేసరికి వెంకన్న మొహంలో చిరునవ్వు వెలిగింది.

"నీ కో మాట సెప్పేద్దామని బేగి వచ్చేసానే. నే సెప్పనేదంటే. లచ్చి! దాని తస్సదియ్య ఆ కాల మొచ్చిందే" అన్నాడు.

లచ్చి కేమీ అర్థం కాలేదు. అలా చూస్తూ నిలబడి పోయింది.

"నీ కర్థం కావేంటే? మన పేదోళ్ళ బాధలు పెభుతోరు అర్దం చేసుకున్నారు. మనలాటోళ్ళకి సాయం చేయడానికి పెభుతోరు బాంకోళ్ళ, మనకి వడ్డీ లేకుండా అప్పిప్పింతారంటే. ఊరోళ్ళ మూరిగాడూ అందరూ సెప్పింద్రు" అన్నాడు వెంకన్న.

"ఏందో మావా! నా కేరి కయ్యే నాగ సెప్పు" అంది లచ్చి.

"రిక్షా కొనుక్కోడానికి మనకి బేంకోళ్ళు పైసా లిత్తారంట. రోజు వారీగా కొద్ది కొద్దిగా సొమ్ము బాంకోరికి కట్టేసుకోవచ్చు మరి ఒకరోడికి అద్దె కట్టే బాధుండదు."

"సరే మావా! ఈ పొద్దు బేగి ఒచ్చిండావు. కొంద్రరగా అన్నం తినేదాం" అంది లచ్చి.

ప్రభుత్వ సహకారంతో వెంకన్న స్వంత రిక్షా కొనుకున్నాడు. అతనికి ఎంతో ఆనందంగా ఉంది. తను ఎలాగైనా శ్రమపడి పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలి. లచ్చిని సుఖపెట్టాలి అనుకున్నాడు వెంకన్న.

ఒక రోజు వెంకన్న వచ్చేసరికి రాజా పలక కోసం ఏడుస్తున్నాడు.

"ఏంటే లచ్చీ, ఊడి పేచీ?" అడిగాడు వెంకన్న.

"రోజూ ఒకటే గోల మావా! పలకా బలపం. ఆయేకావాలంటాడు. పలకా బలపం ఎట్టి సదువు కుంటాడంట. ఎర్రిబాగులోడు ఎనాగరా ఆదవుత దంటే ఇనడు. పోనీ పెల్లి పెద్దదైనాక ఎలుదువు నేరా అంటేకూడా ఇనకుండా గోలెడు తున్నాడు" అంది లచ్చి.

"అయ్యా! అవునయ్యా. అమ్మ ఇదివరకూ ఇనాగే సెప్పింది. పెల్లి పెద్దదయ్యాక ఎల్దువు నేరా అని ఆ పెల్లి పెద్దదైతే యీ పెల్లి సిన్న దుంది. యీ సిన్న పెల్లి పెద్దదైతే మరో పెల్లి ఒత్తాది. అప్పుడది పెద్ద దవ్వాల?" వెక్కి వెక్కి ఏడుస్తూనే అన్నాడు రాజా మరి నా వదు వింలే అన్నట్టు.

లచ్చీ వెంకన్నలకు కర్తవ్యం గుర్తు కొచ్చింది. ఒకరి ముఖాలు ఒకరు చూచుకున్నారు.

"నిజమే మావా! ముందు ఆలోచన లేకపోతే రాజా సెప్పినట్టే అవుతాది" అంది లచ్చి.

"అవునే లచ్చీ. మన కీ ముగ్గురే చాలు" అన్నాడు వెంకన్న.

ఏడుస్తున్న రాజాను దగ్గరకు తీసుకుని— "నిజంగా పలకా బలపం అట్టు కొస్తా. నిన్ను బడిలోకి పంపుతా" అంటూ సముదాయించాడు.

ఆ రోజు సముదాయించడమే కాదు, రాజాకు పలకా బలపం కొని తెచ్చి బడికి పంపించాడు. పలకా బలపం చేతిలో పట్టుకుని అయ్య రిక్షాలో మొదటి సారిగా బడికి వెళుతుంటే ఆ పసివాడి మనసు ఎంతో సంతృప్తితో నిండి పోయింది.

'అందరిలా నేనూ బడి కెళుతున్నా. బాగా సదువుకుంటూ పెద్దోడినౌతా' అనుకున్నాడు. పలకా బలపం మళ్ళీ మళ్ళీ చూసుకున్నాడు. రిక్షా దిగి పిల్లలందరితో బడికి వెళ్ళి పోతున్న రాజాను చూసి మురిసి పోయాడు వెంకన్న. నా రాజా షక్కంగా సదువుకుంటాడు. పెద్దాపీసరోడు అవుతాడు అనుకుంటూ తన రిక్షా తొక్కుకుంటూ వెళ్ళి పోయాడు బేరాలకి. ★

---

**ఒక పుస్తకం బాగా లేకుంటే అది రాసిన వాడి కర్మ. ఆ పుస్తకం కర్మ— అది చదివిన వాడి బుర్ర చెడగొడితే మాత్రం ఆ పుస్తకాన్ని దాన్ని రాసిన వాణ్ణి క్షమించ కూడదు.**

— శామ్యూల్ క్రోథర్స్